రాగం :　　తాళం :　　గానం : అమృతవర్షిణి

రచన : పోతుల రవికిరణ్ గారు　　సంగీతం : కె. రామాచారి

# 192. పాల పొంగల్లే

ప || పాల పొంగల్లే వయసే పూలకొమ్మల్లే మనసే
నీలి మేఘాలే తాకెలే
కోల కళ్ళల్లో కలలే కాలి అందెల్లో అలలే
గాలి గంధాలే పూసెలే
పరువాల వాన జాణ వీణ మెరుపులకే పరిమళమో
పరదాలలోన ఊయలూగు ఉరుములకే పరవశమో
ప్రపంచాన్ని చూస్తుంటే పులకింతలేనేమో　　|| పాల పొంగల్లే ||

చ || 1 సిగ్గులకు బుగ్గలు పూసే ఎవరైనా చూస్తుంటే
ఏమ్మాయో చేస్తుంటే కాస్తో కూస్తైనా
ముగ్గులకు మొగ్గలు వేసే ఆరైనా నూరైనా
ఆనందం తీరేలే ఎంతో కొంతైనా
వణికే పెదవే వయారాలతో
మెరిసే తనువే సరాగాలతో
చిటుక్కని చిటికేస్తే సెలయేరైపోనా
చటుక్కనీ అటుచూస్తే చిరుగాలై రానా
సయాగార అందాలు నాలోనే దాచేనా　　|| పాల పొంగల్లే ||

చ || 2 పూవులకు పుప్పొడి పూసే
పాదాలే చూస్తుంటే పారాణే పూస్తుంటే సంధ్యారాగానా
మువ్వలకు ముద్దుల ధ్యాసే
మోహాలే చూస్తుంటే దాహాలే వేస్తుంటే తీరం చేరేనా
మలుపే తిరిగే వసంతాలలో
వలపే వొలికే సుమంతాలలో
సుఖాలనే శ్రుతి చేస్తూ కోకిలనైపోనా
శుభాలనే జత చేస్తూ జాబిలినై రానా
గులాబీల గుండెల్లో గోదారే పొంగేనా　　|| పాల పొంగల్లే ||